


# విభారే
## తెలుగు దినపత్రిక
## VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శనివారం 06-04-2024 సంపుటి : 06 సంచిక : 206 పేజీలు : 8 వెల : రూ 3-00




## ఎన్నికల్లో మీకు ఎలా కావాలంటే ఆ విధంగా పనిచేస్తా..

అమరావతి:ఏప్రిల్ :06.( మహాన్ న్యూస్ )రాయలసీమలో పోస్టింగ్ కోసం ఒక డీఐజీ అధికారితో చేసుకున్న ఒప్పందం ఐపీఎస్ వర్గాల్లో తాజాగా చర్చనీయాంశమైంది.ఎన్నికల్లో మీకు ఎలా కావాలంటే ఆ విధంగా పనిచేస్తానంటూ ఆయన పోస్టింగ్ తెచ్చుకున్నట్లు చెబుతున్నారు.ఇక ఆ డీఐజీ తీరు నిర్ణయాలపై ఈసీ ఆరా తీస్తోంది.ఒకటి రెండు రోజుల్లో ఆయనతో సహా ఆరుగురు అధికారులపై వేటు వేయవచ్చునని విశ్వాసనీయ సమాచారం. మరో అదనపు డీజీ స్థాయి అధికారి వ్యవహారం కూడా వివాదాస్పదమైంది.ఇటీవల విశాఖ పోర్టు కు డ్రగ్స్ వచ్చిన సమాచారంతో సీబీఐ రంగంలోకి దిగినప్పుడు వారి పనికి ఆటంకం కలిగించడం తాము శాంపిల్స్ తెస్తాం తీస్తామంటూ కొందరు అధికారులతో కలిసి పోర్టుకు వెళ్లడమే ఇప్పుడాయన కొంపముంచిందని అంటున్నారు.ఆయన బదిలీని ఆపడం అధికారపార్టీ నేతలవల్ల కాదని పోలీసు వర్గాలు అంటున్నాయి.




## అధికార పార్టీకి కొమ్ముకాస్తున్న కీలక అధికారులపై చర్యలేవి.?

అమరావతి:ఏప్రిల్ :06.( మహాన్ న్యూస్ )ఆంధ్రప్రదేశ్‌లో అధికార పార్టీకి మద్దతిస్తున్న కొంతమంది అధికారులపై వేటు వేసిన ఎన్నికల సంఘం అసలైన వారిపై మాత్రం చర్యలు తీసుకోలేదు.కలెక్టర్లు,ఎస్పీలపై కొరడా ఝుళిపించి సీఎస్,డీజీపీ నిఘా విభాగాధిపతి లాంటి వారిని వదిలేసిందనే విమర్శలు వస్తున్నాయి.పెద్ద పోస్టుల్లో ఉండి అధికార పార్టీ చెప్పినట్టల్లా చేస్తున్న వారిని వదిలేస్తే ఎన్నికలు ప్రశాంతంగా జరగవని విపక్షాలు అభిప్రాయపడుతున్నాయి. అధికార పార్టీకి కొమ్ముకాస్తున్న అందరిపైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి.

## గొప్ప సంఘ సంస్కర్త డా. బాబు జగ్జీవన్ రామ్ :జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 05-స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త, దేశ తొలి ఉపప్రధాని, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన డా. బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో డా. బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి కలెక్టర్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి ఎన్నో రకాలుగా సేవలు అందించి అందరికీ స్ఫూర్తిగా నిలిచారన్నారు. బాబు జగ్జీవన్ రామ్ కేంద్ర కేబినెట్ మంత్రిగా, పార్లమెంట్ సభ్యుడిగా దేశానికి ఎంతో సేవ చేశారన్నారు. షెడ్యూల్ కులాల వారికి రాజ్యాంగం కల్పించిన హక్కులను పూర్తి స్థాయిలో అందేవిధంగా జీవితాంతం కృషి చేసిన మహోన్నత వ్యక్తి అన్నారు. ఆయన నడిచిన బాట, చూపిన సంస్కరణలు నేటి తరానికి, యువతరానికి ఆదర్శంగా నిలుస్తాయని కలెక్టర్ తెలిపారు. జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, సహాయ సాంఘిక సంక్షేమ అధికారి దిలీప్ భాషా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సరికొత్త అధ్యాయంగా సీఎం జగన్ 'మేమంతా సిద్ధం'







విజయవాడ, ఏప్రిల్ 5 ,ప్రజల కోసం నిలబడ్డ నాయకుడు.. ప్రజాసైన్యంతో ఎన్నికల రణ రంగంలోకి దూకితే ఎలా ఉంటుందో చూడాలంటే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన 'మేమంతా సిద్ధం' సభలను చూడాల్సిందే అంటున్నారు రాజకీయ విశ్లేషకులు.జన సామాన్యంతో చేయి చేయి కలిపి సాగుతున్న ఈ యాత్ర ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో సరికొత్త అధ్యాయంగా నిలిచిపోతుందని అంచనా.ఐదేళ్లు తమను కాపుకాసిన నాయకుడి కోసం ప్రజలు దూరాభారాలు లెక్క చేయడం లేదు.. మలమల మాడ్చే ఎండలనూ పట్టించుకోవడం లేదు. ఒక్కసారి అంటే ఒక్కసారి అభిమాన నేతను కళ్ల నిండా చూసుకోవాలన్న ప్రజల తాపత్రయం అడుగడుగునా ప్రస్ఫుటంగా కనిపిస్తాంటుంది ఈ యాత్ర పొడవునా!.వైఎస్ఆర్ కడప జిల్లాలోని ఇడుపలపాయలో గత నెల 26న మొదలైన యాత్ర ఇప్పటికే కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాలను దాటుకుని నెల్లూరు జిల్లాలోకి ప్రవేశించింది. రాయలసీమ మొత్తం భానుడి భగభగలను సైతం తట్టుకుని అభిమాన జన సముద్రం సీఎం జగన్ వెంట ఒక ప్రవాహంలా కదిలింది. బస్సు యాత్ర రోజూ ఉదయమే ప్రారంభం కావాల్సి ఉండగా.. తెల్లవారుతూండగానే పరిసరాల్లోని అభిమాన గణం ముఖ్యమంత్రి జగన్ బస చేసిన టెంట్ దగ్గరకు చేరిపోతున్నారు.ఒక్కసారి కళ్లారా చూసేందుకు పోటీపడుతున్నారు. వారి అభిమానానికి ఆకలిదప్పులూ భయంతో దూరమైపోయాయి. గొంతు తడారిపోతున్నా.. శరీరం చెమటతో తడిసి ముద్దవుతున్నా.. సీఎం వైఎస్ జగన్‌పై వారి అభిమానం అణువంత కూడా తగ్గలేదు. చిక్కటి చిరునవ్వుతో టెంట్ నుంచి బయటకొచ్చే జగన్‌ను చూసుకున్న తరువాతే వారు ముందుకు కదులుతున్నారు. జై జగన్ అంటూ నినదిస్తూ బస్సుయాత్రతో మమేకమై పోతున్నారు.'మేమంతా సిద్ధం' యాత్రలో ముఖ్యమంత్రి జగన్ ప్రజలతో కలుస్తున్న తీరు అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. బస దగ్గరికి వచ్చిన వారందరినీ పలుకరించి వారి కష్టసుఖాలు తెలుసుకున్న తరువాత మాత్రమే సీఎం జగన్ యాత్రను చేపడుతూండటం గమనార్హం. తమ కష్టాలు తీర్చిన నేతకు కృతజ్ఞత చెప్పాలని వచ్చిన వారు ఏ ఒక్కరినీ నిరాశ పరచరాదన్నదే జగన్ ఆలోచనగా కనిపిస్తోంది. ఈ జన సందోహంలోనే ఎవరైనా తమ కష్టాలు చెప్పుకునేందుకు ముందుకొస్తే వారి బాధను ఆసాంతం వినడం మాత్రమే కాదు.. అక్కడికక్కడే ఆ సమస్య పరిష్కారానికి తగిన ఆదేశాలు, సూచనలు చేసేస్తున్నారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్.ఈ క్రమంలో చాలా సందర్భాల్లో సీఎం జగన్‌తో ఫొటో దిగేందుకు ప్రజలు, అభిమానులు పట్టుబట్టడం వారి అభిమానానికి, పట్టుదలకు ముఖ్యమంత్రి సైతం చాలాసార్లు ఓడిపోతున్నారు కూడా. అడిగిన వారందరితో సెల్ఫీలు దిగిన తరువాతే ముందుకు కదులుతున్నారు.రాజు వెడలె రవితేజములు అలరగ అన్న పద్యం గుర్తుకొస్తుంది ముఖ్యమంత్రి వైఎస్ జగన్ బస్సు యాత్రను చూసిన వారికి. బస్సు ముందు వెనుకల జెండాలతో అభిమాన గణం.. గ్రామ గ్రామాన బస్సు యాత్రకు మిద్దెలెక్కి, చెట్లు ఎక్కి వేచి చూస్తున్న జనం.. ఇదీ జగన్ 'మేమంత సిద్ధం' యాతరంలో ప్రతి దినం ఆవిష??తమవుతున్న దృశ్యం. బస్సు దగ్గరకు రాగానే ఆడా మగా తేడా లేకుండా అందరూ చుట్టుముట్టడం. పూల వర్షం కురిపిస్తూ స్వాగతం పలకడమన్న అపురూపమైన దృశ్యాలు మన మనస్సుల్లో నిలిచిపోతాయి.గ్రామంలో రోడ్ల వెంబడి కదం తొక్కుతున్న వారిని 'ఎందుకింత అభిమానం' అని అడిగితే ఠక్కున వచ్చే సమాధానం.. 'ఆయన మాకు చేసిన దాంతో పోలిస్తే ఇదెంత' అని!. యాత్రలో మరో అధ్భుతమైన ఘట్టం.. ప్రజలతో ముఖ్యమంత్రి జగన్ మాటామంతి. గ్రామాల్లో ప్రజలతో కలిసి సంక్షేమ పథకాలపై చేస్తున్న సమీక్ష ఐదేళ్లలో గ్రామానికి జరిగిన మంచిని ముఖ్యమంత్రి అంకెలతో సహా వివరిస్తున్నప్పుడు గ్రామస్తులు తమ కృతజ్ఞతను వెలిబుచ్చే తీరు కూడా అద్భుతం.బస్సు యాత్రలో చివరి అంకం బహిరంగ సభ. రోజూ జరిగే ఈ సమావేవం కోసం లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ప్రజలు తండోపతండా లుగా తరలి వస్తున్నారు. ఇలా వచ్చిన జనాలకు నిర్వహకులు చేసిన ఏర్పాట్లు ఏమాత్రం చాలని పరిస్థితి. ఇక సీఎం బస్సు సభా ప్రాంగణానికి రాగానే రణ నినాదంలా జై జగన్ నినాదం వినిపిస్తుంది. ముఖ్యమంత్రి స్టేజీ మీద నుంచి ర్యాంప్‌పై నడుస్తుంటే జనాలు ఉర్రూతలూగిపోతు న్నారు. అభిమానుల కేరింతలు.. నినాదాల తో సభా ప్రాంగణం మొత్తం పండుగ వాతావరణం ఏర్పడిపోతోంది. జగన్ స్పీచ్ స్టార్ట్ అవుతుంది. ముఖ్యమంత్రి ప్రతీ మాటకు జనం నుంచి అదే స్థాయిలో రియాక్షన్. అది రాజకీయ స్పీచ్ కాదు.. జుగల్బందీలా కొనసాగే డిస్కషన్.ఉదయం నుంచి ఎదురు చూసిన జనానికి సీఎం జగన్ మాట్లాడిన మాటలు టానిక్‌గా ఉంటాయి. సభ పూర్త య్యాక రెట్టించిన ఉత్సాహంతో ముఖ్యమం త్రి జగన్ చెప్పిన మాటలను తమ ఊరికి మోసుకెళ్తారు. అక్కడ సభ గురించి చర్చపెడతారు. సీఎం జగన్ చెప్పినట్లు వారే స్టార్ క్యాంపేనర్లుగా పథకాలను ప్రజలకు వివరిస్తారు. ఆయనపై జరిగే కుట్రలను ప్రజాకోర్టులో ఎండగడతారు.

## కిరణ్‌కుమార్ నమ్మకద్రోహి.. చిత్తుగా ఓడిస్తాం: మంత్రి పెద్దిరెడ్డి

చిత్తూరు: ఏపీకి ప్రత్యేక హోదా రాకపోవడానికి, రాష్ట్ర విభజన జరగడానికి మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి కారణమని అన్నారు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి.నాడు కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా ఉండి ఇప్పుడు నిస్సిగ్గుగా బీజేపీలో చేరారని తీవ్ర విమర్శలు చేశారు.కాగా, పెద్దిరెడ్డి శుక్రవారం పుంగనూరులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి మాట్లాడుతూ.. వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రంలో అనేక కుటుంబాలు ఆర్థికంగా బలపడ్డాయి. విద్య, వైద్యం కోసం వేల కోట్లు రూపాయలు ఖర్చు చేసి సీఎం జగన్ ప్రజలకు అండగా నిలుస్తున్నారు. పేద కుటుంబాలు వైద్యం కోసం ఖర్చు చేసే పనిలేకుండా ముఖ్యమంత్రి జగన్ బాధ్యత తీసుకున్నారు. సీఎం జగన్‌ను మళ్లీ గెలిపించి మన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలి.ఒకే కుటుంబం ఇక్కడ 30 ఏళ్లు అధికారంలో ఉండి కూడా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయలేదు. ఐదేళ్లలో నియోజకవర్గాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి చూపించాం. త్వరలోనే ఇంటింటికీ నల్లా ద్వారా నీరు అందిస్తాం. మే 13న జరిగే ఎన్నికల్లో నన్ను, ఎంపీగా మిథున్ రెడ్డిని గెలిపించాలని కోరుతున్నాను. మీ ఓటును ఫ్యాన్ గుర్తుకు వేసి గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ విజయానికి మనమంతా కృషి చేయాలి.ఇదే సమయంలో.. గతంలో ఇద్దరు కేంద్ర మంత్రులను ఓడించాం. ఇప్పుడు మాజీ ముఖ్యమంత్రిని ఓడిస్తాం. చిత్తు చిత్తుగా కిరణ్ కుమార్ రెడ్డిని ఓడిస్తాం. కిరణ్ కుమార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సీఎం వైఎస్ జగన్‌ను వేధించారు. ప్రత్యేక హోదా రాకపోవడానికి, రాష్ట్ర విభజన జరగడానికి కిరణ్ కుమార్ రెడ్డి కారణం. కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా ఉండి ఇప్పుడు నిస్సిగ్గుగా బీజేపీలో చేరారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉండి మనకు నీరు కూడా రాకుండా అడ్డుకున్నారు. కిరణ్ కుమార్ నమ్మకద్రోహి' అంటూ కామెంట్స్ చేశారు.



## జగన్ పై షర్మిల సంచలన వ్యాఖ్యలు



హత్యారాజకీయాలకు స్వస్తి పలికాలంటే జగన్ ను ఓడించాలని వైఎస్ షర్మిల పిలుపునిచ్చారు. హంతకులను కాపాడేందుకు జగన్ తన సిఎం పదవిని వాడుకుంటున్నారని అన్నారు. వైఎస్ఆర్ జిల్లా అమంగపల్లిలో ఆమె శుక్రవారం బస్సు యాత్రను ప్రారంభించి మాట్లాడారు.వివేకానందరెడ్డిని హత్య చేయించినవారికే మళ్లీ ఎంపీ టికెట్ ఇచ్చారని, అందుకే కడప నుంచి తాను పోటీకి దిగానని షర్మిల స్పష్టం చేశారు. హంతకులు ఎట్టి పరిస్థితుల్లోనూ చట్టసభలకు వెళ్లకూడదని, అందుకే ఈ నిర్ణయం తీసుకున్నానని చెప్పారు. 'ఒకవైపు రాజశేఖరరెడ్డి బిడ్డ, మరోవైపు వివేకానందరెడ్డిని హత్య చేయించిన వ్యక్తి ఉన్నారు. ఎవరిని గెలిపించాలో ప్రజలే నిర్ణయించుకోవాలి' అని ఆమె అన్నారు.ప్రత్యేక హోదా సాధిస్తానని అధికారంలోకి వచ్చిన జగన్ ఆ తర్వాత రాష్ట్రాన్ని బిజేపికి తాకట్టు పెట్టారని షర్మిల ఆరోపించారు. రాజధాని లేదు.. పోలవరం పూర్తి కాలేదు.. రాష్ట్రంలో అభివృద్ధే జరగలేదని అన్నారు. వైఎస్ఆర్ ఉండి ఉండే ఈపాటికి కడపలో స్టీల్ ప్లాంట్ నిర్మాణం పూర్తయ్యేదని చెప్పారు.


# సంపాదకీయం

శనివారం 06-04-2024

## ఓపెన్ మార్కెట్ తో రైతుల సమస్యలు తీరతాయా

గతేడాది కనీసం 65 దేశాలలో రైతులు నిరసనలు చేపట్టారు. ఖండాంతరాలలో జరిగిన ఈ నిరసనలు ప్రధానంగా పంటల ధరలు, అధిక ఉత్పత్తి వ్యయం, చౌకైన దిగుమతులు, ప్రోత్సాహకాల ఉపసంహరణ, స్థానిక సమస్యలకు వ్యతిరేకంగా సాగాయి. నిజానికి వ్యవసాయ సంక్షోభం కొనసాగడానికి స్వేచ్ఛా మార్కెట్లే కారణం. మార్కెట్లకు విజ్ఞత ఉంటే, రైతులు నష్టపోవడానికి కారణమే లేదు. ఆర్థిక వ్యవస్థ ఎంత లోపభూయిష్టంగా ఉందో చెప్పడానికి రైతుల నిరసనలు నిదర్శనం. చట్టబద్ధమైన కనీస మద్దతు ధర అనేది భారతీయ రైతులకే కాదు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న సాగుదారులకు కూడా అనుసరణీయ మార్గం. వ్యవసాయాన్ని ఉద్దేశపూర్వకంగా పేదరికంలో ఉంచిన ఆర్థిక రూపకల్పనను సమూలంగా సరిదిద్దడానికి ఇదే సమయం. భారతదేశంలో, ఐరోపాలోని కొన్ని ప్రాంతాల్లో రైతుల తిరగబడటాన్ని ప్రపంచం గమనిస్తోంది. 2023 జనవరి నుండి కనీసం 65 దేశాలలో రైతులు నిరస నలు చేపట్టారు. కనీవినీ ఎరుగని నిరసనల వెల్లువ వెనుక కారణాలు వేరువేరుగా ఉన్నప్పటికీ, వాటన్నింటినీ కలిపే సాధారణ సూత్రం ఒకటే: నియంత్రణ లేని మార్కెట్ ఆర్థిక వ్యవస్థ వైఫల్యం. రైతులు తమ అసంతృప్తిని వెళ్లగక్కేందుకు ఉపయోగించే పదాలు ఒక దేశం నుండి మరొక దేశానికి భిన్నంగా ఉండవచ్చు. వ్యవసాయ ఆదాయాన్ని పెంచడంలో మార్కెట్లు విఫలమయ్యాయి. భారతదేశ రైతులు కనీస మద్దతు ధరను చట్ట బద్ధమైన హక్కుగా కోరుకుంటుండగా, యూరోపియన్ రైతులు తమ ఉత్పత్తులకు సరైన విలువను డిమాండ్ చేస్తున్నారు. కెన్యాలో బంగా ళాదుంపల ధర పతనం, నేపాల్‌లో కూరగాయల ధరలు తక్కువగా ఉండటంతో పాటు జర్మనీ, ఫ్రాన్స్ , బెల్జియంతో సహా యూరప్‌లోని అనేక దేశాలలో ఉత్పత్తి వ్యయం పెరగడం, చౌక దిగుమతులు, ఉత్పత్తి ధరలు పడిపోవడాన్ని కూడా నిరసనలు హైలైట్ చేశాయి. స్పెయిన్ లోని రైతులు నాలుగు లక్షల లీటర్ల పాలను వీధుల్లో పారబోశారు. మలేషియా సాగుదారులు తక్కువ వరి ధరలకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఫ్రాన్స్ లో, అధ్యక్షుడు మాక్రాన్ తో ఇటీవల జరిగిన సమావేశంలో చిన్న రైతుల ప్రముఖ సంస్థ అయిన 'కాన్ఫెడరేషన్ పేసన్'... రైతులకు సామాజిక రక్షణ కల్పించడంతో సహా హామీ ఇవ్వబడిన వ్యవసాయ ధర కంటే తక్కువ ధరకు కొనుగోళ్లను అనుమతించకూడదనే వాగ్దానాన్ని కోరింది. వాణిజ్య సరళీకరణను కూడా రైతులు వ్యతిరేకించారు. జర్మనీ, ఫ్రాన్స్ , రొమేనియా, ఇటలీ, పోలాండ్‌లలో రైతులు ఉక్రె యిన్ నుండి వచ్చే చౌక దిగుమతులకు వ్యతిరేకంగా నిరసనలు నిర్వ హించారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను సమీక్షించాలని కోరుతున్నారు. వారు హైవేలను అడ్డుకున్నారు, దిగుమతి చేసుకున్న వ్యవసాయ ఉత్పత్తులను తీసుకువెళుతున్న ట్రక్కులను నిలిపివేశారు, చాలా చోట్ల దిగుమతి చేసుకున్న ఆహార పదార్థాలను ధ్వంసం చేశారు. ఫ్రాన్స్ లో, చౌకైన చేపల దిగుమతులకు వ్యతిరేకంగా వేలాది మంది రైతులు, మత్స్యకారులు ఓడరేవుల వద్ద నిరసన తెలిపారు. ఇది వ్యవ సాయ జీవనోపాధిని నాశనం చేస్తుందని వారు చెప్పారు. భారతదేశం విషయానికి వస్తే, ప్రపంచ వాణిజ్య సంస్థ నుండి భారత్ వైదొలగా లని నిరసన తెలుపుతున్న రైతులు తమ డిమాండ్‌ను పునరుద్ఘాటించారు. 'డౌన్ టు ఎర్త్' మ్యాగజైన్ సంకలనం ప్రకారం, యూరప్‌లోని 24 దేశాలు రైతు నిరసనలను ఎదుర్కొంటుండగా, ఆఫ్రికాలో 12, ఆసియాలో 11, దక్షిణ, ఉత్తర, మధ్య అమెరికాల్లో ఎనిమిదేసి దేశాలు, ఓషియానియాలో రెండు దేశాలు గత సంవత్సరం రైతు ప్రదర్శనల వల్ల ప్రకంపించిపోయాయి. ఐరోపాలో, స్వతంత్ర పాన్?యూరోప్ మీడియా నెట్‌వర్క్ అయిన 'యూరాక్టివ్' 2024 జనవరి?ఫిబ్రవరిలో తాజా దశ నిరసనలపై చేసిన అధ్యయనం... రైతులకు న్యాయమైన, లాభదాయకమైన ధర కోసం బలమైన డిమాండ్ ఉంటోందని తెలిపింది. ప్రధానంగా ఫ్రాన్స్ , జర్మనీ, స్పెయిన్, ఇటలీ నుండి ఈడిమాండ్ వెలువడింది. బెల్జియం రైతులు ఆహార గొలుసు విధానంలో కూడా రక్షణ కోరుకుంటున్నారు. నికర సున్నా ఉద్గారాలను సాధించే ప్రయత్నంలో యూరోపియన్ కమిషన్ విధించడానికి ప్రయత్నిస్తున్న కఠినమైన పర్యావరణ నిబంధనలపై కూడా వారి కోపం నిర్దేశితమైంది. వ్యవసాయ రంగంపై వాణిజ్య ప్రభావం యూరోపియన్ యూనియన్ రైతులకు ఆందోళన కలిగిస్తోంది. జర్మన్ రైతుల ప్రద ర్శనలు... వ్యవసాయ వాహనాలకు ఇంధనంపై పన్ను మినహాయింపులను ఉపసంహరించుకోవడం గురించి సాగాయి 'నైట్రేట్ డైరెక్టివ్' లాంటి కఠినమైన పర్యావరణ నిబంధన లతోపాటు తక్కువ ధరలను భర్తీ చేయడానికి ప్రోత్సాహకాల డిమాండ్‌పై దృష్టి సారించాయి. సారాంశంలో, ఖండాంతరాలలో జరిగిన ఈ నిరసనలలో చాలా వరకు ప్రధానంగా పంటల ధరలు, అధిక ఉత్పత్తి వ్యయం, చౌకైన దిగు మతులు, ప్రోత్సాహకాల ఉపసంహరణ, స్థానిక సమస్యలకు వ్యతి రేకంగా ఉన్నాయి. వ్యవసాయ ధరలను స్థిరీకరించడానికి అనేక దశాబ్దాలుగా అనేక ప్రోత్సాహకాలు, దేశీయ మద్దతు యంత్రాంగాలు ప్రయత్నించిన ప్పటికీ, వాస్తవికత ఏమిటంటే వ్యవసాయ కష్టాలు ప్రపంచవ్యాప్తంగా మరింత తీవ్రమవుతున్నాయి. వ్యవసాయంలో మార్కెట్ సంస్క రణలు అరువు తెచ్చుకున్న అమెరికాలో కూడా స్వేచ్ఛా మార్కెట్ రూపకల్పన అనేది చిన్న రైతులను వ్యవసాయం నుండి ఎలా బయటకు నెట్టిందో, వారిని కష్టాల బాటలో ఎలా వదిలివేసిందో, పొలంలో విధ్వంసాన్ని ఎలా సృష్టించిందో 'నాసా' మాజీ శాస్త్రవేత్త వేదవ్రత పెయిన్ దర్శకత్వం వహించిన 'డెజా వు' డాక్యుమెంటరీ చూపిస్తుంది. కాబట్టి స్వేచ్ఛా మార్కెట్ పరిష్కారం కాదు. నిజానికి వ్యవసాయ సంక్షోభం కొనసాగడానికి ఇదే కారణం. మార్కెట్‌లకు విజ్ఞతఉంటే, సమర్థతకు ప్రతిఫలమివ్వగలిగితే, వ్యవసాయం నష్టపోయే ప్రతిపాదనగా ఉండటానికి కారణమే లేదు. ఆర్థిక వ్యవస్థ ఎంతలోపభూయిష్టంగా ఉందో చెప్పడానికి ప్రపంచవ్యాప్తంగా రైతుల నిరసనలు నిదర్శనం. వ్యవసాయాన్ని ఉద్దేశపూర్వకంగా పేదరికంలో ఉంచిన ఆర్థిక రూపకల్పనను సమూలంగా సరిదిద్దడానికి ఇది సమయం. చట్టబద్ధమైన కనీస మద్దతు ధర అనేది భారతీయ రైతులకు మాత్రమే కాదు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న సాగుదారులుఅందరికీ వర్తించే మార్గం. మార్కెట్లు తదనుగుణంగా సర్దుబాటు అవుతాయి.

## దళితులకు అన్యాయం చేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు..జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు..కే బాబురావు




కర్నూలు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 5 విభారే న్యూస్. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం దళితులకు తీవ్ర అన్యాయం చేశాయని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కే బాబురావు తీవ్రంగా విమర్శించారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎస్సీ సెల్ జిల్లా కార్యవర్గ సమావేశంలో బాబురావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దళితులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర అన్యాయం చేశాయని రాబోయే ఎన్నికలలో కేంద్రంలో బిజెపిని, రాష్ట్రంలో బిజెపికి వత్తాసు పలుకుతున్న వైసిపి, టిడిపి ప్రభుత్వాలను ఓడించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పడే విధంగా మన సత్తా చాటాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీలోనే దళితులకు న్యాయం జరిగిందని ప్రతి కార్యకర్త సైనికుడిగా పని చేసి వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకొని కేంద్రంలో రాహుల్ గాంధీ ని ప్రధాని చేయడమే లక్ష్యంగా పనిచేయాలని బాబురావు పిలుపునిచ్చారు. అనంతరం ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఈ లాజరస్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో బీసీల తర్వాత అత్యధికంగా ఎస్సీలు రెండవ స్థానంలో ఉన్నారని ఎస్సీ వర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని రాష్ట్రంలో కేంద్రంలో రాక్షస పాలన సాగుతుందని కేంద్రంలో బిజెపి పాలనకు మణిపూర్ సంఘటనే ఉదాహరణ అని కరోనా సమయంలో వలస జీవులు ఎన్నో అవస్థలకు గురయ్యారని పదవులు శాశ్వతం కాదని చేసిన పనులు శాశ్వతమని రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దళితులకు అన్యాయం చేశారని ఎన్నికల ముందు ఇచ్చిన మాట తప్పాడని దళితులకు 45 సంవత్సరాలు పూర్తయిన వారికి పెన్షన్ ఇస్తానని ఇవ్వలేదని, దళితుల పెళ్లికి లక్ష రూపాయలు చెల్లిస్తామని, దళితులు చనిపోతే ఐదు లక్షలు ఇన్సూరెన్స్ చేస్తామని హామీ ఇచ్చారని, దళితుల 25 పథకాలను రద్దు చేశారని, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను నవరత్నాలకు మళ్లించారని విమర్శించారు. అనంతరం కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు మూలింటి మారెప్ప డిసిసి గౌరవాధ్యక్షులు ఉండవెల్లి వెంకటన్న డిసిసి ఉపాధ్యక్షులు బి బతుకన్న షేక్ రియాజుద్దీన్ ఏవి నాయుడు, డిసిసి ప్రధాన కార్యదర్శి పోతుల శేఖర్ పిసిసి అధికార ప్రతినిధి బి ఆంజనేయులు జిల్లా కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ అనంతరత్నం డిసిసి అధికార ప్రతినిధి అమానుల్లా మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ఎస్ ప్రమీల సేవాదల్ జిల్లా అధ్యక్షురాలు వెంకట సుజాత ఓబిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట రాముడు రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఎస్సీ బజారన్న జి బాలన్న ప్రధాన కార్యదర్శి దానమయ్య కార్యదర్శి కిరణ్ కుమార్ సిటీ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్ డిసిసి కార్యదర్శులు బి సుబ్రహ్మణ్యం యు శేషయ్య ఎస్సీ సెల్ సత్యరాజు కాంగ్రెస్ నాయకులు సాంబశివుడు గోవర్ధన్ ఐఎన్టియుసి నాయకులు మహేష్ ప్రతాప్ ఆశీర్వాదం ఆనందం మహిళా కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ఎస్ సారమ్మ సిటీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లలిత హైమావతి కెవి లక్ష్మి మొదలగువారు పాల్గొన్నారు.

## 06.04.2024 శనివారం శని త్రయోదశి పురస్కరించుకుని శనీశ్వర స్వామికి ప్రత్యేక పూజలు




కర్నూలు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 05 విభారె న్యూస్. శనివారము, త్రయోదశిశని త్రయోదశి సందర్భంగా(06-04-2024) ఏలినాటి శని అర్ధాష్టమ శని అష్టమ శని జరుగుతున్న రాశుల వారు ఈ శని త్రయోదశి పర్వదినమును నాడు శని భగవానుని పూజించడం ఆయుష్య హోమం చేసుకోవడం తైలాభిషేకములు చేసుకోవడం వలన విశేషముగా శనైశ్చర స్వామివారి అనుగ్రహము కలుగును. ఈ క్రింద తెలిపిన రాశుల వారు ఈ శని త్రయోదశి రోజున శని భగవానుని పూజలు హోమములు చేసుకోవడం ఉత్తమ ఫలితాన్ని ఇస్తుంది. 1). మకర, కుంభ, మీన రాశి వారికి ఏలినాటి శని. 2). కర్కాటక రాశి వారికి అష్టమ శని. 3). వృశ్చిక రాశి వారికి అర్ధాష్టమ శని. పూజా రుసములు. 1) సంపూర్ణముగా శనైశ్చర సహిత ఆయుష్య హోమము-3,500( ఉదయం 10:30 గంటలకు ప్రారంభం.)2) తైలాభిషేకము-200( ఉదయం 7 గంటల నుండి ప్రారంభం.)3) శని త్రయోదశి సంకల్పం-116వివరములకు సంప్రదించగలరు. వినయ్ కుమార్ శర్మ-8919495919ప్రహ్లాద శర్మ-8985806794దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబరు. 8896123777

## రాజధాని పూర్తి చేయాలంటే చంద్రన్నతోనే సాధ్యం...



విభారే న్యూస్‌డోన్ మా ప్రతినిధి :-ఏప్రిల 5 డోన్‌మండలం, కొత్తబురుజు గ్రామంలో "ఎన్నికల ప్రచారంలో" భాగంగా గ్రామ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డి తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి మాట్లాడుతూ...జగన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ కు రాజధాని లేని రాష్ట్రంగా చేశాడని, దేశంలో అన్ని రాష్ట్రాలకు రాజధాని ఉంటే కేవలం మన ఆంధ్ర రాష్ట్రాన్నికి రాజధాని లేదని అన్నారు. మన రాష్ట్రానికి రాజధాని నిర్మాణంపూర్తి చేయాలన్నా, యువతకు ఉద్యోగ అవకాశాలు రావాలన్నా, పేద ప్రజల జీవితాలతో వెలుగులు రావాలన్నా మనం నారా చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిని చేసుకోవాలని అన్నారు. కావున డోన్ నియోజకవర్గ టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డి ని, పార్లమెంట్ ఎం.పి అభ్యర్థి బైరెడ్డి శబరి ని గెలిపించుకోని నారా చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిని చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డోన్ నియోజకవర్గ టిడిపి జనసేనా బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి.-బాబు జగజీవన్ రామ్... యుటిఎఫ్



డోన్‌విభారే న్యూస్ మా ప్రతినిధి :- ఏప్రిల్ 5 డోన్ యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. దేశంలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి , అణగారిన వర్గాల వారికి సరైనన్యాయం జరగాలంటే రాజ్యాధికారం బడుగు బలహీన వర్గాల వారి చేతుల్లో ఉండాలని అంబేద్కర్ బలంగా విశ్వసించారు. ఈ సూత్రాన్ని నమ్మి, ఆచరించిన వారిలో బాబు జగ్జీవన్ రాం ఒకరు అని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బి వై సుబ్బరాయుడు అన్నారు. యుటిఎఫ్ సీనియర్ నాయకులు కేశవరెడ్డి, డోన్ మండల గౌరవ అధ్యక్షులు సంజీవరెడ్డి, జిల్లా కార్యదర్శి నరసింహారెడ్డి, ప్యాపిలి మండల అధ్యక్షులు కృష్ణ నాయక్ ,క్రిష్ణగిరి మండల అధ్యక్షుడు రామమూర్తి డోన్ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ నాల్గు దశాబ్దాలు అవిరళ కృషి చేసిన బాబూ జగజ్జీవనరాంపాత్రచిరస్మరణీయమైనది అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లతీఫ్, చంద్రమోహన్, రమేష్ నాయుడు, బాల రంగారెడ్డి, ప్రసాద్, రామకృష్ణుడు, శ్రీనివాసరెడ్డి, రాజన్న తదితరులు పాల్గొన్నారు

## చంద్రబాబుకు లీగల్ నోటీసులు

విజయవాడ, ఏప్రిల్ 5ఏపీలో ఎన్నికల వేళ వైసీపీ ఫిర్యాదుతో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడుకు ఎన్నికల సంఘం నోటీసులు జారీ చేసింది. అదే సమయంలో టీడీపీ కంప్లైంట్‌తో మంత్రి జోగి రమేశ్, వైసీపీ నేత లేళ్ల అప్పిరెడ్డికి నోటీసులు ఇచ్చారు సీఈవో ముకేష్ కుమార్ మీనా. తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకు ఎన్నికల సంఘం నోటీసులు జారీ చేసింది. మార్చి 31న ఎమ్మిగనూరు, మార్కాపురం, బాపట్ల సభల్లో చంద్రబాబు ఎన్నికల ప్రచార ప్రసంగంపై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి వైసీపీ ఫిర్యాదు చేసింది. ఎన్నికల ప్రచారంలో సీఎం జగన్‌పై ఎన్నికల కోడ్ ను ఉల్లంఘిస్తూ పరుష పదజాలంతో అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ వైసీపీ కంప్లైంట్ చేసింది. సీఈవో ముకేష్ కుమార్ మీనాకు వైసీపీ నేతలు లేళ్ల అప్పిరెడ్డి, మల్లాది విష్ణు ఫిర్యాదు చేశారు. దీంతో చంద్రబాబుకు ఈసీ నోటీసులు ఇచ్చింది. చంద్రబాబు చేసిన ప్రసంగాలపై 48 గంటల్లో వివరణ ఇవ్వాలని సీఈవో నోటీసులు జారీ చేశారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్.. జిల్లా కలెక్టర్ డా.జి.సృజన..




కర్నూలు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 05 విభారె న్యూస్. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని, అటువంటి మహనీయుల ఆశయాలను భావితరాలకు అందించడమే నిజమైన నివాళి జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పేర్కొన్నారు. శుక్రవారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా నగరంలోని ఆర్ఎస్ రోడ్డు కూడలిలో ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమ అభివృద్ధికి కృషి చేసిన గొప్ప నాయకుడు డా.బాబు జగ్జీవన్ రామ్ అన్నారు. కేంద్ర మంత్రి గా పని చేసిన సమయం లో అట్టడుగు బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేసిన గొప్ప నాయకుడని, వారిని స్ఫూర్తిగా తీసుకొని మనం భావితరాలకు మార్గదర్శకులుగా ఉండాలన్నారు. భారతదేశంలో హరిత విప్లవం, భారత వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో అతను అందించిన సంపూరం ప్రశంసనీయం అని తెలిపారు. బాబు జగ్జీవన్ రామ్ని స్ఫూర్తి గా తీసుకొని ప్రతి కుటుంబంలోని పిల్లలను బాగాచదివించుకోవాలన్నారు .కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ జెడి రంగలక్ష్మీదేవి, సెట్కూర్ సీఈఓ రమణ, సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## వైసీపీ తీర్థం పుచ్చుకున్న గంజహల్లి గ్రామ టీడీపీ నాయకులు..



ఎమ్మిగనూరు ఏప్రిల్ 5 విభారే న్యూస్..05.04.2024 శుక్రవారం రోజు ఎమ్మిగనూరు పార్టీ కార్యాలయంలో కర్నూలు పార్లమెంట్ వైకాపా అభ్యర్థి బి.వై రామయ్య,ఎమ్మెల్సీ మధుసూదన్,ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి బుట్టా రేణుక ల సమక్షంలో గోనెగండ్ల మండల నాయకులు నాగేష్ నాయుడు,గంజహల్లి సర్పంచ్ రాముడు అద్వర్యంలో టీడీపీ నుండి మాజీ ఎంపీటీసీ గంజిలయ్య,బెస్త పెద్ద సవారీ,బెస్త చిన్న సవారీ,అరవ వీర నాయుడు, అరవ సోమన్న,బద్రి మాచపురం,చాకలి వెంకటేష్,వీరేశ్ బోయ,అరవ రాజశేఖర్ లతో పాటు బెస్త,బోయ,ఎస్సి సామాజికవర్గానికి చెందిన దాదాపు 300 కుటుంబాలు వైసీపీలోకి చేరడం జరిగింది వీరిని పార్టీ కండువాలు కప్పి సాదరంగా వైసీపీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రవి నాయుడు,దొరబాబు నాయుడు, అల్లబకాష్, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నాయకత్వ శిక్షణా తరగతులను జయప్రదం చేయండి :- సిఐటియు



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- ఏప్రిల్ 5 ఈనెల 13న జరిగే నాయకత్వ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై.ఎల్లయ్య,జిల్లా సహాయ కార్యదర్శి టి.శివరాం పిలుపునిచ్చారు.శుక్రవారం స్థానిక మోటార్ వర్కర్స్ యూనియన్ కార్యాలయం నందు డోన్ పట్టణ కమిటీ,డోన్,ప్యాపిలి మండల కమిటీల ఉమ్మడి సమావేశం సిఐటియు మండల అధ్యక్షులు పి.రామాంజనేయులు అధ్యక్షతన జరిగింది.సిఐటియు మండల కార్యదర్శి ఏవి.భాస్కర్ రెడ్డి,కోశాధికారి బి.నాగమద్దయ్య,పట్టణ అధ్యక్షులు నక్కిశ్రీకాంత్,ప్యాపిలి మండల కార్యదర్శి చిన్నరహిమాన్ పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూకార్మికులు,ఉద్యోగుల సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తూ సిఐటియు జెండా ఎల్లప్పుడూ కార్మికులకు అండగా ఉండి పోరాడి విజయం దిశగా నడిపిస్తుందని వారన్నారు.ఈ సందర్భంగా సిఐటియు చేసిన పోరాటాలు,సాధించిన ఫలితాలను కార్మికులకు గుర్తుచేశారు.ఈ మధ్యకాలంలో అంగన్వాడీలు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కొరకు 43 రోజులు చేసిన సమ్మెకు,మున్సిపల్ కార్మికులు చేసిన 16 రోజుల సమ్మెకు మద్దతుగా సిఐటియు అనుబంధ కార్మిక సంఘాలను, ఉద్యోగ సంఘాలను ఏకం చేసి చివరి వరకు వారికి అండగా ఉండి ముందుండి నడిపించి కార్మికులకు విజయాలు సాధించి పెట్టిన సంఘం సిఐటియు సంఘం అన్నారు. ఆశ వర్కర్లు,మధ్యాహ్న భోజన కార్మికులు,గ్రామ సహాయకుల సంఘం,వివోఏ ల సంఘం, లారీ,ఆటో తదితర అనేక రంగాలలోని కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు దేశంలో సిఐటియు సంఘమే ముందుండి అండగా నిలుస్తుందన్నారు.దేశంలో అన్ని కార్మిక సంఘాల కన్నా అత్యధిక సభ్యత్వం కలిగి ఉన్న సంఘం సిఐటియు అని వారు కొనియాడారు.పాలక ప్రభుత్వాలు కార్మిక సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా, నిరంకుశంగా వ్యవహరిస్తున్నాయని,కార్మికులు పోరాటాలు చేసే సందర్భంలో నిర్బంధాలు,అరెస్టులతో ఎన్ని ఆటంకాలు కల్పించినా సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు ధైర్యంగా ఉండి ముందుకు సాగడానికి సిద్ధం కావాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు ఉపాధ్యక్షులు నాగన్న,వివోఏల సంఘం అధ్యక్ష,కార్యదర్శులు మధుసూదన్ నాయుడు,లక్ష్మణ్,కోశాధికారి గుండాలయ్య,గ్రామ సహాయకుల సంఘం అధ్యక్షులు రామచంద్రుడు,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కుల్లాయప్ప,మోటార్ వర్కర్స్ యూనియన్ కోశాధికారి సుబ్బారెడ్డి,నాయకులు రామచంద్రుడు,కిట్టు,శివ రంగస్వామి,హుస్సేన్ పీరా,నారాయణ,ఎర్రన్న,ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు మహేష్,వన్నూరు, నాగేశ్వరరావు,సూరన్న,బాలు,ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు చిన్నమ్మ, సిఐటియు ప్యాపిలి మండల అధ్యక్షులు రామాంజనేయులు, ప్యాపిలి గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష,కార్యదర్శులు శ్రీనివాసులు,మహేంద్ర,బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు జలదుర్గం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కొడుకా... కూతురా...

## విజయమ్మ ఎటూ వైపు

కడప, ఏప్రిల్ 5 వైఎస్ జగన్మోహన్ రెడ్డి వచ్చే ఎన్నికల ప్రచారం ప్రారంభించే ముందు ఇడుపుల పాయలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆ కార్యక్రమానికి జగన్ తల్లి విజయలక్ష్మి వచ్చారు. కుమారుడ్ని ఆశీర్వదించారు. ఈ పరిణామం చాలా మందిని ఆశ్చర్యపరిచింది. తల్లి విజయలక్ష్మి మద్దతు జగన్‌కు ఉన్నట్లేనా అని చర్చించుకున్నారు. అయితే కొద్ది రోజుల తర్వాత వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ప్రకటనకు ఇడుపుల పాయకు వచ్చారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆమెతో పాటు ప్రత్యేక విమానంలో విజయలక్ష్మి వచ్చారు. కుమార్తె షర్మిలను కూడా ఆశీర్వదించారు. అంటే.. అటు కుమారుడికి.. ఇటు కుమార్తెకు కూడా ఆమె మద్దతుగా ఉంటున్నారు. అయితే ఇప్పుడు ఒకరిపై ఒకరు రాజకీయం చేసుకుంటున్నారు. జగన్ విమర్శలు చేస్తున్నారు. షర్మిల జగన్ పై తీవ్రంగా విరుచుకుపడుతున్నారు. ఇలాంటి సమయంలో ఇద్దరి వైపు ఉండటం సాధ్యం కాదు. మరి విజయలక్ష్మి మద్దతు ఎవరికి ఉంటుంది ? వైఎస్ విజయమ్మ సంక్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. కుమారుడి వైపు ఉండాలా?కుమార్తె వైపు ఉండాలన్నది తేల్చుకోలేకపోతున్నారు. ఆ ఇద్దరూ తనకు రెండు కళ్ళు అని గతంలోనే ఆమె చెప్పుకొచ్చారు. అందుకే ఇద్దరినీ ఆశీర్వదిస్తున్నారు. ఆప్యాయతను పంచుతున్నారు. కానీ ఏ తల్లికి అలాంటి పరిస్థితి రాకూడదు. రాజశేఖర్ రెడ్డి బతికున్నంత వరకు ఆమె సాధారణ గృహిణి. ఏనాడైతే ఆయన చనిపో యారో.. అప్పటినుంచి పిల్లల రాజకీయ ఉన్నతి కోసం బయటకు రావాల్సి వచ్చింది. ఇప్పుడు ఆ ఇద్దరు పిల్లలు ప్రత్యర్థులుగా మారడంతో ఎవరి వైపు ఉండాలో తెలియక సతమతమవుతున్నారు.అన్న జగన్ ను విభేదించి తెలంగాణలో షర్మిల పార్టీ పెట్టారు. ఆ సమయంలో వైసీపీ గౌరవ అధ్యక్షురా లుగా వైఎస్ విజయమ్మ ఉన్నారు. ఏపీలో తన కుమారుడు అధికారంలోకి రావడం, తెలంగాణలో షర్మిల అదృష్టాన్ని పరీక్షించుకోవడం దైవసంకల్పంగా భావించారు. అప్పుడున్న పరిస్థితుల్లో షర్మిలకు అండగా నిలవాలని నిర్ణయం తీసుకున్నారు. వైసిపి గౌరవ అధ్యక్షురాలు పదవికి రాజీనామా చేశారు. అయితే ఇప్పుడు అదే షర్మిల ఏపీ రాజకీయాల్లోకి అడుగుపెట్టడం.. సోదరుడిని ప్రత్యర్థి గా భావించి టార్గెట్ చేయడం.. అటు వైసీపీ సైతం షర్మిలకు వ్యతిరేకంగా విమర్శలు చేస్తుండడం..అవి పతాక స్థాయికి చేరడంతో విజయమ్మ ఎటువైపు నిలుస్తారు అన్నది ప్రశ్నార్థకంగా మారింది.ఇటీవల జగన్ రాష్ట్రవ్యాప్త బస్సు యాత్రకు శ్రీకారం చుట్టారు. ఇడుపాలపాయలోని తన తండ్రి సమాధి వద్ద నివాళులు అర్పించారు



వైఎస్ విజయమ్మ స్వయంగా హాజరై జగన్ ను ఆశీర్వదించారు. ఆత్మీయతను పంచి వెన్ను తట్టి ప్రోత్సహించారు. అయితే అక్కడికి కొద్ది రోజులకే షర్మిల కాంగ్రెస్ అభ్యర్థుల జాబితాతో ఇడుపాల పాయకు వెళ్లారు. ఆమె వెంట ప్రత్యేక విమానంలో విజయమ్మ కూడా వచ్చారు.అక్కడే షర్మిల తాను ఎందుకు కడప నుంచి పోటీ చేస్తోంది.. వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడైన అవినాష్ రెడ్డికి మరోసారి జగన్ టికెట్ ఇచ్చారని తప్పు పట్టారు. జగన్ హత్య రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని విజయమ్మ సమక్షంలోనే ఆరోపించారు. తనకు ఎంపీ సీటు ఇవ్వాలని కోరినందునే వివేకానంద రెడ్డిని హత్య చేశారని కూడా చెప్పుకొచ్చారు. అయితే విజయమ్మ సమక్షంలోనే షర్మిల ఈ వ్యాఖ్యలు చేయడం విశేషం.అయితే పిల్లలిద్దరి విషయంలో విజయమ్మ ఓ రకమైన ఇబ్బంది పడుతున్నారు. అయితే ఆమె షర్మిల వెంట ఉన్నారని సన్నిహితులు చెబుతున్నారు. కానీ జగన్ వివేకానంద రెడ్డి హత్య నిందితులను వెనుకేసుకు రావడం విజయమ్మకు సైతం ఇష్టం లేదని.. కానీ కుమారుడిని వదులుకునేందుకు ఆమె మనసు అంగీకరించడం లేదని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. రాజశేఖర్ రెడ్డి బతికున్నంత వరకు రాజకీయాల జోలికి వెళ్లే అవకాశం ఆమెకు కలగలేదు. కానీ పిల్లలిద్దరికీ పొలిటికల్ లైఫ్ ఇవ్వాలన్న ఆలోచనతో ఆమె బయటకు వచ్చారు. వరికీ మద్దతు ఇవ్వకుండా విజయమ్మ తటస్థంగా ఉంటారని వైసీపీ వర్గాలు నమ్ముతున్నాయి. కానీ ప్రస్తుతం విజయమ్మ షర్మిల వద్దే ఉంటున్నారు. రెండు, మూడు సార్లు షర్మిలతో కనిపిస్తే.. కుమార్తెకే ఆమె మద్దతు ఉన్నట్లుగా ప్రచారం జరుగుతుంది. ఇది సీఎం జగన్‌కు ఇబ్బందే. అందుకే మధ్యేమార్గంగా.. ఇడుపుల పాయలో ప్రార్థనలు చేసే సందర్భాల్లో జగన్ వెంట ఉండేలా ఒప్పించినట్లుగా తెలుస్తోంది. ప్రస్తుత పరిస్థితి ప్రకారం చూస్తే.. విజయమ్మ గతంలోలా ఎన్నికల ప్రచారంలో పాల్గొనే పరిస్థితి లేదని భావిస్తున్నారు. తన బిడ్డను మరోసారి గెలిపించాలని ఆమె నోరారా కోరలేరు. ఎందుకంటే ఇద్దరు బిడ్డలు అధికారం కోసం పోరాడుతున్నారు. ఏ బిడ్డ కోసం అన్నది ఆమె తేల్చుకోలేకపోతున్నారు. ఈ పరిస్థితి వైఎస్ విజయమ్మను ఒత్తిడికి గురి చేసేదే. ఇప్పుడు పిల్లలు ఇద్దరు ప్రత్యర్థులుగా మారడంతో.. ఎవరి వైపు ఉండాలో తెలియక.. బ్యాలెన్స్ గా ముందుకు సాగుతున్నారు. అయితే ఈ పరిణామ క్రమంలో రాజశేఖర్ రెడ్డి కుటుంబ చరిత్ర మసకబారుతుండడంతో అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# కూటమిలో మార్పులుచేర్పులు ?


విజయవాడ ,టిడిపి-జనసేన-బిజెపి కూటమిలో మార్పులు, చేర్పులు ఉంటుందనే చర్చ ఆయా పార్టీల్లో జరుగుతుంది. ఇరు పార్టీలు పరస్పర అవగాహనతో కొన్ని నియోజక వర్గాలను మార్చుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం. అదేవిధంగా కొన్ని చోట్ల ప్రకటించిన అభ్యర్థుల స్థానాల్లో కొత్త అభ్యర్థులను ప్రకటిస్తారని తెలుస్తోంది. పొత్తులో భాగంగా నర్సాపురం లోక్సభను బిజెపి తీసుకు ంది. అయితే ఆ పార్టీ ప్రకటించిన అభ్యర్థి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ అయితే వైసిపి సులువుగా గెలుస్తుందన్న అభిప్రాయానికి కూటమి పార్టీలు వచ్చాయి. దీంతో ఈ సీటును టిడిపి తీసుకుని బిజెపికి ఏలూరు లోక్సభ సీటును ఇచ్చేందుకు నిర్ణయం జరిగినట్లు తెలిసింది. టిడిపి తరపున సిట్టింగ్ ఎంపి కనుమూరు రఘురామకృష్ణంరాజు ఈ నియోజకవర్గం నుండి బరిలోకి దిగనున్నారు. ఎన్నికల పర్యటనలో ఉన్న టిడిపి అధినేత చంద్రబాబును ఆయన బుధవారం కలిశారు. అనంతరం నర్సాపురం అభ్యర్థిగా టిడిపి ప్రకటిస్తుందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. వీటితో పాటు మరికొన్ని చోట్ల టిడిపి తన అభ్యర్థులను మార్చే అవకాశం ఉందని పార్టీ నేతలు చెబుతున్నారు. గజపతి నగరం అభ్యర్థిగా కొండపల్లి శ్రీనివాస్ను, శ్రీకాకుళం అభ్యర్థిగా గోండు శంకర్, పైలా ప్రసాద్ను మాడుగులకు, కొలికపూడి శ్రీనివాస్ తిరువూరుకు, మడకశిర ఎంఈ సునీల్ కుమార్ను, తంబళ్లపల్లికి జయచంద్రారెడ్డిని, ఆదిమూలం కొనేటిని సత్యవేడుకు, సొంగ రోషన్ను చింతలపూడి అభ్యర్థులుగా టిడిపి తన అభ్యర్థులుగా ప్రకటించింది. వీరిలో కొంతమందిపై వ్యతిరేకత ఉండగా, మరికొన్ని చోట్ల ప్రత్యర్థులు బలంగా ఉన్నారని తేలినట్లు సమాచారం, దీంతో వీరిని మార్చే పనిలో టిడిపి అధిష్టానం ఉన్నట్లు సమాచారం. దీనికి సంబంధించి కసరత్తు కూడా పూర్తయినట్లు చెబుతున్నారు.పాతపట్నం అభ్యర్థిగా కలమట వెంకట రమణ, శ్రీకాకుళం అభ్యర్థిగా గుండా లక్ష్మీదేవి, మాడుగుల రామానాయుడు, మడకశిర నుంచి పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు ఎంఎస్ రాజును, చింతలపూడి నుంచి కెఎస్ జవహర్ను ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. తిరువూరు నుంచి వైసిపి సిట్టింగ్ ఎమ్మెల్యే కొక్కిలగడ్డ రక్షణనిధి పేరు తెరపైకి వస్తోంది. ఆయన వైసిపి నుంచి బయటకు వచ్చారు. బిజెపి కూడా అనపర్తి అభ్యర్థిగా ప్రకటించిన శివకృష్ణరాజును మార్చాలని భావిస్తున్నట్లు తెలిసింది. గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో తన సొంత గ్రామం రంగపురం నుంచి సర్పంచ్గా పోటీ చేస్తే ఆయనకు డిపాజిట్లు కూడా దక్కలేదు. దీంతో శివకృష్ణరాజును మార్చాలనే నిర్ణయం తీసుకుంది. అనపర్తి టిడిపి ఇన్చార్జి నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని బిజెపిలో చేరాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి ఒత్తిడి తీసుకొచ్చిన్నట్లు సమాచారం. పార్టీ మారే ప్రసక్తే లేదని రామకృష్ణారెడ్డి చెప్పిన్నట్లు తెలిసింది. దీంతో ఈ సీటును టిడిపికి అప్పగించి మరో సీటును తీసుకోవాలని బిజెపి ఆలోచిస్తున్నట్లు సమాచారం. జమ్మలమడుగు శాసనసభ అభ్యర్థిగా చపిడిరాళ్ల ఆదినారాయణ రెడ్డిని బిజెపి ప్రకటించింది.

# కలసి కట్టుగా పని చేసి తెలుగుదేశం పార్టీని గెలిపించుకుందాం....



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- ఏప్రిల్ 5 డోన్ మండల పరిధిలోని కోట్రాయి, తిరుణాంపల్లె గ్రామాలలో ఎన్నికల ప్రచారం, జయహో బీసీ,సూపర్ సిక్స్ కార్యక్రమాలలో భాగంగా గ్రామ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలకు డోన్ నియోజకవర్గ టిడిపి, జనసేనా , బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డి తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి మాట్లాడుతూ... రానున్న ఎన్నికల్లో అందరం కలిసి కట్టుగా పని చేసి వైసిపి పార్టీ ఓడగొట్టాలని, వైసిపి ప్రభుత్వంలో బిసిలకు న్యాయం జరగలేదని, బిసిలకు పెద్ద పీఠ వేసింది తెలుగుదేశంపార్టీనేనని అన్నారు. సంపూర్ణ మద్యపాన నిషేధం చేశాకే 2024 ఎన్నికల్లో ఓట్లు అడుగుతా' అని జగన్ తన నోటితోనే చెప్పాడు. మాట నిలబెట్టుకున్నాడా? తన సంపాదన కోసం నాసిరకం మద్యం అమ్ముతూ ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నాడు. జగన్ రెడ్డి ప్రజలకు, రాష్ట్రానికి ఏదైనా మంచి చేస్తే అది చెప్పుకుని ఓట్లు అడగాలి. దోచుకోవడం, దాచుకోవడం తప్ప ప్రజలకు మంచి చేయడం అన్నది జగన్ రెడ్డి చరిత్రలో లేదు. అందుకే ఎన్నికలు అనగానే శవ రాజకీయం మొదలు పెట్టాడని అని అన్నారు. డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డి ని, పార్లమెంట్ అభ్యర్థి ఎం.పి బైరెడ్డి శబరి ని గెలిపించుకోని నారా చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిని చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డోన్ నియోజకవర్గ టిడిపి,జనసేనా , బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే శిల్పా



విభారెన్యూస్నంద్యాలమాప్రతినిధిఏప్రిల్05-ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు,భారతనాల్గవ ఉప ప్రధానమంత్రి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సమసమాజ స్థాపనకు విశేష కృషిగావించిన కృషిపలుడు డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతిసందర్భంగా నంద్యాల శాసన సభ్యులు శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులుఅర్పించారు. డా. జగ్జీవన్ రామ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మహేశ్వరరెడ్డి, దేశం సుధాకర్ రెడ్డి 1వ వార్డు వైఎస్సార్సీపీ ఇంచార్జి మునయ్య, ఎర్రన్న, తిమ్మరాజు, తదితరులు పాల్గొన్నారు.

# గన్నవరం...ఎవరికి వరం

విజయవాడ, ఏప్రిల్ 5 గన్నవరం.. ఈ పేరు చెబితేనే అధికార, ప్రతిపక్షాల్లో హైఅలర్ట్ కనిపిస్తుంది. గన్నవరంలో గెలుపు ఇరు పార్టీలకు ఎంతో ప్రతిష్ఠాత్మకం. ఐదేళ్లుగా నిత్యం ఏదో వివాదంతో.. అనునిత్యం వార్తల్లో నిలుస్తున్న నియోజకవర్గమూ గన్నవరమే. గతంలో ప్రత్యర్థులుగా తలపడిన వారే.. మరోసారి కాలుదువ్వుతున్నారు.ఐతే పాత ప్రత్యర్థులు ఇప్పుడు పార్టీలు మారారు. అటు వారు ఇటు.. ఇటు వారు అటు వైపు నుంచి తలపడుతున్నారు. ఇద్దరి బ్యాక్‌గ్రౌండూ పెద్దదే.. అంగ, అర్థబలాల్లో ఒకరికి ఒకరు తీసిపోని పరిస్థితి. మరి ఈ సమ ఉజ్జీల సమరంలో గెలిచేది ఎవరు? గన్నవరం ఏ పార్టీకి వరంగా మారబోతోందిరాష్ట్ర రాజకీయాలకు రాజధాని విజయవాడ.. ఈ నగరానికి అనుకుని ఉండే నియోజకవర్గం గన్నవరం. అంతర్జాతీయ విమానాశ్రయం ఉన్న గన్నవరం పేరు చెబితేతెలియని వారు ఉండరు. విద్య, వాణిజ్య పరంగానే కాదు.. రాజకీయంగానూ గన్నవరం నియోజకవర్గానికి పెద్ద చరిత్రే. గతంలో ఎందరో హేమాహేమీలు ప్రాతినిధ్యం వహించిన ఈ నియోజకవర్గం ఈసారి హోరాహోరీ పోటీకి వేదికైంది. ఇద్దరు సమ ఉజ్జీల సమరానికి తెరలేచింది. అంగ, అర్థ బలాలే కాదు.. వ్యూహ, ప్రతివ్యూహాలు, ఎత్తుకు పైఎత్తులతో గన్నవరం రాజకీయం హీట్ పుట్టిస్తోంది. టీడీపీకి కంచుకోట లాంటి ఈ నియోజకవర్గంలో ఈ సారి వెలువడే తీర్పు కోసం రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తి కనిపిస్తోంది.ఈ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా వల్లభనేని వంశీమోహన్, టీడీపీ అభ్యర్థిగా యార్లగడ్డ వెంకట్రావ్ పోటీచేస్తున్నారు. ఈ ఇద్దరూ గత ఎన్నికల్లోనూ ప్రత్యర్థులుగా పోటీ చేసిన వారే. ఐతే ఆ ఎన్నికల్లో ఏ పార్టీ తరఫున పోటీ చేశారో.. ఇప్పుడు అదే పార్టీకి వ్యతిరేకంగా పోటీ చేస్తున్నారు. అంటే అటు వారు ఇటు.. ఇటు వారు అటు మారిపోవడంతో మొత్తం రాజకీయ సమీకరణాలే మరాపోయాయి. గత ఎన్నికల్లో కేవలం 800 ఓట్ల తేడాతో గెలిచిన వంశీ, ఈ సారి అధికార పార్టీ అండతో మళ్లీ గెలుస్తాననే ధీమాతో ఉన్నారు. వరుసగా రెండుసార్లు గెలిచిన వంశీమోహన్ మూడోసారి గెలిచి హాట్రిక్ సాధిస్తానని చెబుతున్నారు.తన ప్రత్యర్థులు ఎవరైనా గెలిచేది తానేనంటున్న వంశీ.. వైసీపీలో పూర్తిస్థాయి పట్టు సాధించారు.

## ధర్మాన్ని గెలిపించాలి: ప్రతుల్..



ఎమ్మిగనూరు ఏప్రిల్ 5 విభారె న్యూస్.. పట్టణంలో శుక్రవారం 30వ వార్డు కౌన్సిలర్ చెన్నమ్మ, ఇంఛార్జ్ విశ్వనాథ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక కుమారుడు బుట్టా ప్రతుల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతుల్ మాట్లాడుతూ.. 'విశ్వసనీయత ఒకవైపు, మోసం మరోవైపు.. నిజం ఒకవైపు, అబద్ధం మరో వైపు.. ఇంటింటి ప్రగతి ఒకవైపు.. తిరోగమనం మరోవైపు.. రెండింటిలో ఎటువైపు మొగ్గాలన్న దానిపై ప్రతి ఒక్కరూ ఆలోచించి ధర్మాన్ని గెలిపించాలన్నారు.

## పెన్షన్స్ పంపిణీ చేయటంలో నిర్లక్ష్యం

### సంజాయిషీ కోరిన మున్సిపల్ కమిషనర్



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 05- పెన్షన్స్ పంపిణీ చేయడం లో సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం వహించినందుకు 21 మంది సెక్రటరీలకు మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి గురువారం మెమో జారీ చేశారు. మున్సిపల్ కార్యాలయం లో కమిషనర్ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాల పురపాలక సంఘము నందలి 48 వార్డుల సచివాలయాల యందు సామాజిక భద్రత పెన్షన్స్ 100శాతం పూర్తి చేయమని మరియు అందరూ సెక్రెటరీలు ఉదయం 07.00 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు సచివాలయంలో అందుబాటులో ఉండి పెన్షన్స్ పంపిణీ సక్రమంగా చేయమని చెప్పడం జరిగిందన్నారు . సచివాలయాల తనిఖీల్లో భాగంగా గురువారం కమిషనర్ ఉదయం 8:50 గంటలకు 36 వ వార్డు సచివాలయాన్ని తనిఖీ చేసినప్పుడు ఎడ్యుకేషన్ సెక్రటరీ. శానిటేషన్ సెక్రటరీ మాత్రమే సచివాలయంలో ఉన్నారని మిగతా 6 మంది సెక్రెటరీలు అందుబాటులో లేరని అన్నారు. అలాగే 35 వార్డ్ యందు 8 మంది సెక్రటరీలు అందుబాటులో లేరని అన్నారు. 41 వార్డు లో కూడా 7 మంది సెక్రటరీలు లేరని తెలిపారు, కావునా సిబ్బంది విధుల యందు నిర్లక్ష్యం అలసత్వం వహించి నందులకు వీరిపై క్రమశిక్షణా చర్యలు తీసుకొంటామని తెలిపారు. మెమా అందిన 24 గంటల లోపల వ్రాత పూర్వకంగా సంజాయిషీ ఇవ్వాలని లేని యడల వీరిపై సీసీఏ రూల్సు మేరకు చర్యలు తీసుకొంటామని కమిషనర్ అన్నారు .

## పైప్ లైన్ పనులు పరిశీలన



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 05- నంద్యాల పట్టణం లో ప్రియాంక నగర్ లో పైప్ లైన్ పనులను గురువారం మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి పరిశీలించారు. అక్కడ ఉన్న సిబ్బంది కి తగు సూచనలు చేశారు. కమిషనర్ వెంట మున్సిపల్ ఎమ్ ఈఈ రమణ మూర్తి. డీఈ శ్రీనివాసులు రెడ్డి. శానిటేషన్ సూపరైజర్ లక్ష్మినారాయణ. ఉన్నారు.

## ఘనంగా జగ్జీవన్ రామ్ 116 వ జయంతి వేడుకలు

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 05-స్వాతంత్ర్య సమరయోధుడు, దళిత హక్కుల పరిరక్షకుడు, భారత మాజీ ఉ ప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 1908 ఏప్రిల్ 5న బీహార్ రాష్ట్రం, షాబాద్ జిల్లా, చాంద్వా గ్రామంలో... నిమ్న జాతి కులంలో జన్మించిన జగ్జీవన్ రామ్ బాల్యం నుంచే దేశభక్తిని పునికి పుచ్చుకొని జాతీయోద్యమమైన స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొని పరాయి పాలకులతో పోరాడిన గొప్ప స్వాతంత్ర సమరయోధుడని కొనియాడారు. కేంద్రంలో అనేక కీలక శాఖలకు మంత్రిగా, రక్షణ శాఖ మంత్రిగా, దేశానికి ఉప ప్రధానిగా సేవలు అందించి దేశ సమగ్రతకు, అభివృద్ధికి అహర్నిశలు శ్రమించిన పరిపాలనా దర్శకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ డాక్టర్ అంకిరెడ్డి. శానిటేషన్ సూపరైజర్ లక్ష్మినారాయణ. శివ ప్రసాద్ రెడ్డి. మున్సిపల్ సిబ్బంది. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# మేరునగధీరుడు బాబు జగ్జీవన్ రామ్.. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు..: కె బాబురావు



కర్నూలు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 05 విభారె న్యూస్..మేరునగధీరుడు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కె బాబురావు ఆయన సేవలను కొనియాడారు. బాబు జగ్జీవన్ రామ్ బీహార్ రాష్ట్రం చాంద్వా జిల్లాలో జన్మించారని ఆయన స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త భారత పార్లమెంటులో సుమారు 40 ఏళ్ళ పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించారని, ఉప ప్రధానిగా వ్యవహరించారని బాబురావు అభిప్రాయ పడ్డారు. విద్యార్థి దశ నుండి గాంధీజీ అహింసా వాదానికి ఆకర్షితులై 1930 లో జరిగిన సత్యాగ్రహోద్యమంలో పాల్గొని లాఠీ దెబ్బలు తిన్నారని జగ్జీవన్ రామ్ అనతి కాలంలోనే తన పరిపాలనా దక్షత ప్రజల పట్ల ఎనలేని ప్రేమ నిస్వార్థ సేవతో అసమాన ప్రతిభ కనబరిచి ఎన్నో ఘన విజయాలు సాధించి తిరుగులేని నాయకునిగా గుర్తింపు పొందారని చట్టసభలకు మూడుసార్లు ఏకగ్రీవంగా ఎన్నికై సంచలనం సృష్టించారని శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన జగ్జీవన్ రామ్ 117 వ జయంతి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రసంగించారు. నాయకులు కార్యకర్తలు ముందుగా ఐదు రోడ్ల సర్కిల్ నందలి జగ్జీవన్ రామ్ కాంస్య విగ్రహమునకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయం నందలి జగ్జీవన్ రామ్ చిత్రపటమునకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు మూలింటి మారెప్ప పిసిసి ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ డిసిసి అధ్యక్షులు ఉ ఒడవెల్లి వెంకటన్న డిసిసి ఉపాధ్యక్షులు బి బతుకన్న డిసిసి ప్రధాన కార్యదర్శి పోతుల శేఖర్ పిసిసి అధికార ప్రతినిధి బి ఆంజనేయులు జిల్లా కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ అనంతరత్నం డిసిసి అధికార ప్రతినిధి అమానుల్లా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఈ లాజరస్ మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ఎస్ ప్రమీల సేవాదల్ జిల్లా అధ్యక్షురాలు వెంకట సుజాత ఓబిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట రాముడు సిటీ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్ డిసిసి కార్యదర్శులు అబినాయుడు బి సుబ్రహ్మణ్యం యు శేషయ్య ఎస్సీ సెల్ సత్యరాజు కాంగ్రెస్ నాయకులు యన్ సి బజారన్న సాంబశివుడు గోవర్ధన్ ఐఎన్టియుసి నాయకులు మహేష్ ప్రతాప్ ఆశీర్వాదం ఆనందం మహిళా కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ఎస్ సారమ్మ సిటీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లలిత హైమావతి కెవి లక్ష్మి మొదలగువారు పాల్గొన్నారు.

## రమణ భరోసా తో సొంతగూటికి చేరిన 38వ వార్డుకు చెందిన పలు కుటుంబాలు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 05-నంద్యాల పట్టణం వైఎస్సార్ నగర్ 38వ వార్డుకు చెందిన పలు కుటుంబాలు ఇటీవల టీడీపీలో చేరడం జరిగింది. వీరంతా తమ భవిషత్తు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే ఉందని గ్రహించి స్థానిక వార్డు వైఎస్సార్సీపీ ఇంచార్జి రమణ ఆద్వర్యంలో మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి సమక్ష్యంలో సొంతగూటికి వైసీపీలో చేరడం జరిగింది.వీరందరికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు.ఈసందర్భంగామాజీమంత్రిశిల్పామోహన్ రెడ్డి మాట్లాడు తూ... వైఎస్సార్ నగర్ కు చెందిన వలు కుటుంబాలు వైఎస్సార్ పార్టీలోఉంటూ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేవారని, అయితే పలు కారణాలతో వీరంతాటీడీపీలో చేరారని తెలిపారు. వీరి సమస్యల న్నింటిని పరిష్కరించేందుకు స్థానిక వార్డు ఇంచార్జి రమణ భరోసా ఇవ్వడంతో స్వంత పార్టీని వీడటం సరికాదని గ్రహించి తిరిగివైసీపీలోకి స్వచ్ఛందంగా రావడం సంతోషంగా ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శేఖర్, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

# బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని జరుపుకోవడం చరిత్ర

**- ఎమ్మిగనూరు నియోజకవర్గ వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి బుట్టా రేణుక..**



ఎమ్మిగనూరు ఏప్రిల్ 5 విభారె న్యూస్.శుక్రవారం రోజు ఎమ్మిగనూరు పట్టణం వైఎస్సార్సీపీ పార్టీ కార్యాలయం శిల్పా హెస్టేట్ నందు బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు.బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి బుట్టా రేణుక,ఎమ్మెల్సీ మధుసూదన్, మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయ నాయకులు జగ్జీవన్ రామ్ జయంతి కావడంతో ప్రతి సంవత్సరం ఏప్రిల్ 5వ తేదీన బాబు జగ్జీవన్ రామ్ జయంతిని జరుపుకుంటామని. జగ్జీవన్ రామ్ 1908 ఏప్రిల్ 5న బీహార్‌లో "అంటరానివారు" అని పిలువబడే కులంలో ఆయన జన్మించారు.జగ్జీవన్ రామ్ రాజకీయ నాయకులు మాత్రమే కాదు దేశంలోని అణగారిన కులాల గొంతులను బయటకు తీసుకురావడానికి భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాడటానికి అతను తన జీవితంలో ఎక్కువ భాగాన్ని అంకితం చేశారు. సామాజిక సంస్కర్తగా దేశానికి ఆయన చేసిన కృషి ఇతర పెద్ద ప్రభావాల కంటే చాలా తీవ్రంగా ఉంది,ఎందుకంటే ఆయన దళితుడని.జగ్జీవన్ రామ్ జవహర్‌లాల్ నెహ్రూ యొక్క మొదటి క్యాబినెట్ సభ్యులు భారత రాజ్యాంగ సభ సభ్యులు అతి పిన్న వయస్సు మంత్రి. చాలా కొద్ది మంది మాత్రమే సామాజిక న్యాయం యొక్క సూత్రాలను గట్టిగా నొక్కిచెప్పారు మరియు వారిలో ఆయన ఒకరు.జగ్జీవన్ రామ్,సామాజిక న్యాయం కోసం పోరాట యోధుడిగా,1935 సంవత్సరంలో ది ఇండియన్ డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ యొక్క సృష్టిలో చాలా ముఖ్యమైన భాగం.ఈ సంస్థ సమాజంలోని అణగారిన ప్రజలకు సమానత్వం సంక్షేమాన్ని అందించడంపై దృష్టి సారించింది.అతను బీహార్ శాసనసభలో భాగమైన తర్వాత 1937లో గ్రామీణ కార్మిక సంక్షేమానికి పూర్తిగా అంకితమైన అనేక ఉద్యమాల సామూహిక సంస్థకు కూడా ప్రసిద్ధి చెందారు. తరువాత, భారత జాతీయ కాంగ్రెస్‌లో సభ్యులు అయ్యారు,అక్కడ ఆయన నలభై సంవత్సరాలుగా,ఆయన అనేక పోర్ట్‌ఫోలియోలలో హృదయపూర్వకంగా పనిచేశారు.ఈయన యొక్క తీవ్రమైన కచేరీలు భారతదేశంలోని ప్రతి పౌరుడికి, అతని వ్యక్తిత్వానికి అతను చేసిన కృషికి వేడుకలకు దారితీసింది. అతని వారసత్వాన్ని గౌరవించటానికి అతని దహన స్థలం స్మారక చిహ్నంగా చేయబడింది మరియు దానిని "సమత స్థల్" అని పిలుస్తారు. భారతదేశం అతని జన్మదినాన్ని "సమతా దివస్" లేదా "సమానత్వ దినోత్సవం"గా జరుపుకుంటుంది,వివిధ రకాల సామాజిక అణచివేత మరియు కుల వివక్షకు వ్యతిరేకంగా ఆయన చేసిన యుద్ధాన్ని సమానత్వం సంక్షేమంతో కూడిన సామాజిక సమాజాన్ని ప్రోత్సహించడానికి అతని ఆలోచనలను గుర్తుచేసుకోవడానికి ఆయన జన్మదినాన్ని జరుపుకుంటున్నాము అన్నారు..ఈ కార్యక్రమంలో బుట్టా శివ నీలకంఠ,బుట్టా ప్రతుల్,బుట్టా రంగయ్య,మాచాని వెంకటేష్,రియాజ్,సునీల్,పాల శ్రీనివాస్ రెడ్డి,శివగారు, కొమ్ము రాజశేఖర్,డిష్ కేశవరెడ్డి,వీరూపాక్షి రెడ్డి,లక్ష్మీ కాంత్ రెడ్డి,గట్టు ఖాజా,చాంద్,ఖిబుల హుస్సేన్,విశ్వనాథ్, మాచాని రఘు,నక్కల మిట్ట శ్రీనివాసులు,ఎరుకుల సూరి,జె.రఘువీర, ప్రభాకర్, సోమనాథ్,ఉరుకుంద వైకాపా నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ బీ ఐ కాలనీలో ఎమ్మెల్యే శిల్పాకు ఘన స్వాగతం



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 05-నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 16 వార్డు ఎస్ బీ ఐ కాలనీలో కౌన్సిలర్ విజయభాస్కర్ ఆధ్వర్యంలో వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి కి ఘనంగా స్వాగతం పలికారు. వైసిపి అభ్యర్థులగా ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డిది ఎమ్మెల్యే చిల్పా రవిచంద్ర రెడ్డిని గెలిపించాలని వార్డ్ కౌన్సిలర్ విజయభాస్కర్ ప్రజలను కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ2019లో ఏదైతే హామీలు ఇచ్చామో అవన్ని వైఎస్ఆర్ ప్రభుత్వం నమ్మకంతోటి నెరవేర్చినటువంటి పరిస్థితిఈరోజు మన రాష్ట్రంలో ఉంది అని చెప్పడానికి నేను చాలా గర్వపడుతున్నాను ఎన్నికలలో నంద్యాలను ఎవరు ఈ అభివృద్ధి చేశారో వారిని ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మభూన్నిసా, ఆర్జియం కళాశాల చైర్మన్ మిద్దె శివరాం, ఏపీ ఎస్సీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్ జెసిఎస్ కన్వీనర్ దాల్మిల్ అమీర్,శిరిగిరి రమేష్,చింత శ్రీనివాసులు, సుబ్బరాయుడు, ఆర్ సుబ్బారెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి, పిసి రామచంద్రారెడ్డి, సుధాకర్, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మేడ సుబ్బ లక్ష్మయ్య, సుధాకర్, బువనేశ్,రగు, నాగేంద్రారెడ్డి, శంకర్ నాయక్, కృష్ణారెడ్డి, ప్రదీప్ ,మస్తాన్, ముస్తఫా,గిరి, రితేష్ రెడ్డి, మరియు వార్డు వైసిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## శుక్రవారం టౌన్ బ్యాంకులో రివ్యూ సమావేశం...

ఎమ్మిగనూరు ఏప్రిల్ 5 విభారే న్యూస్.శుక్రవారం రోజు ఎమ్మిగనూరు టౌన్ బ్యాంక్ కార్యాలయంలో యూకే రాజశేఖర్ టౌన్ బ్యాంక్ చైర్మన్ ఆధ్వర్యంలో రివ్యూ సమావేశం జరిగినది. ఈ సమావేశం లో బ్యాంక్ సీఈవో గంగాధర్ బ్యాంక్ డైరెక్టర్స్ సయాద్ చంద్. మహానందయ్య శెట్టి. శ్రీరామ్. రజాక్. వడ్డే రంగన్న. బుడ్డప్ప పల్లవి రాజ శేఖర్. బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.



# గాండ్ల కుటుంబాలు వైసీపీలో చేరిక



---విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 05- నంద్యాల పట్టణంలో టీడీపీని వీడిన గాండ్ల వంశానికి చెందిన 90 కుటుంబాలు శుక్రవారం మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి ఆద్వర్యంలో మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి సమక్ష్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. గాండ్ల వెంకటరత్నం, గాండ్ల జగన్ మోహన్, మాజీ కౌన్సిల్ గాండ్ల రాజేశ్వరి, లక్ష్మీదేవి, శ్రీనివాసులు, సుధీర్, రమణారావు, రామన్న, నాగేశ్వరరావు, సుంకరి ఎల్లారెడ్డి, బాలాజీ, రమణ, ఉపేంద్ర, జంబులయ్య, ప్రశాంతి, మరియు వారి కుటుంబ సభ్యులు చేరడం జరిగింది. వీరందరికి మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. వీరితోపాటు మాజీ కౌన్సిలర్ నంద్యాల పట్టణ రెండవ క్లస్టర్ అధ్యక్షుడు పున్నాశేషయ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి మాట్లాడుతూ...గాండ్ల రమణ మరియు వారి వంశీకులు, కుటుంబ సభ్యులు ఒకే మాట, ఒకే నాయకత్వంలో ఉంటూ మాట తప్పని వారిగా పేరు ఉందన్నారు. మాజీ మంత్రి ఎస్వీ సుబ్బారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి కుటుంబంతో గాండ్ల కుటుంబ సభ్యులకు సన్నిహిత సంబంధం ఉందన్నారు. ఎస్వీ కుటుంబంతో ఎన్నో సంవత్సరాల నుండి రాజకీయంగా, వ్యక్తిగతంగా అనుభందం కొనసాగిస్తున్న గాండ్ల కుటుంబ సభ్యులు ఎస్వీ మోహన్ రెడ్డి సూచనలు, సలహాల మేరకు, నేడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి రావడం ఎంతో శుభపరిణామం అన్నారు. పార్టీలో చేరిన వీరందరిని ఎస్వీ కుటుంబం ఎలా చూసుకుంటుందో అలాగే శిల్పాకుటుంబం చూసుకుంటుందని తెలిపారు. గతంలో గాండ్ల రమణ కౌన్సిలర్ గా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తే తాను వారి విజయానికి కృషిచేశానని, మెజారిటీతో గెలిపించేందుకు సహకరించామని గుర్తు చేశారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**